teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 220 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 14 ఫిబ్రవరి 2026 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## సేవాతీర్థ్ నుంచి ప్రధాని కొంగొత్త పాలన

సౌత్ బ్లాక్ నుంచి సేవాతీర్థ్కు మారిన ప్రధాని కార్యాలయం

ప్రమాద బాధితులకు పీఎం రహత్ వరం

05







### తెలంగాణ మున్సిపల్ పోరులో

# కాంగ్రెస్ జయకేతనం



- పుంజుకున్న 'గులాబీ' దళం
- కాంగ్రెస్‌కు గట్టి పోటీ
- 30 చోట్ల హంగ్.. కీలకంగా మారిన స్వతంత్రులు
- కింగ్ మేకర్లుగా స్వతంత్రులు
- మేయర్, చైర్మన్ పీఠాలను దక్కించుకునేందుకు వ్యూహాలు

05




తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య హోరాహోరీ పోరు సాగింది. 2026 మున్సిపల్ సంగ్రామంలో బీఆర్ఎస్ పార్టీ తన పట్టును నిరూపించుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా అద్భుత ఫలితాలను సాధించింది. అధికార కాంగ్రెస్ పార్టీ పలు జిల్లాల్లో ఆధిక్యం కనబరిచినప్పటికీ, క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ గట్టి సవాల్ విసిరింది.

# న్యాయవ్యవస్థలో

## జవాబుదారీతనంపై చర్చ

- పదేళ్లలో న్యాయమూర్తులపై 8,360 ఫిర్యాదులు
- ఒక్క ఏడాదిలోనే 1,170 ఫిర్యాదులు నమోదు
- ఫిర్యాదుల పరిష్కారానికి ఇన్-హౌస్ ప్రొసీజర్

05



### ప్రయాణికులకు ఫాస్ట్‌ట్యాగ్

# బంపర్ ఆఫర్

### క్లీన్ టాయిలెట్ పిక్చర్ ఛాలెంజ్

ఫోటో తీయండి.. రూ. 1000 రీఛార్జ్ పొందండి

జాతీయ రహదారులపై మరుగుదొడ్ల పరిశుభ్రతే లక్ష్యం




న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): జాతీయ రహదారులపై ప్రయాణించే ప్రయాణికులకు మరింత సౌకర్యం ఌ పరిశుభ్రత కల్పించాలనే లక్ష్యంతో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఓ కొత్త కార్యక్రమం ప్రారంభించింది. దీని ద్వారా రూ. 1000 విలువైన ఫాస్ట్‌ట్యాగ్ రీచార్జ్ ఉచితంగా పొందవచ్చని ప్రకటించింది. దీనికి సంబంధించిన ఒక ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఎన్‌హెచ్ఏఐ 'క్లీన్ టాయిలెట్ పిక్చర్ ఛాలెంజ్' పేరుతో ప్రారంభించిన

మిగతా 2 లో



## ప్రజా పాలనకు పట్టాభిషేకం

మున్సిపల్ విజయంపై డిప్యూటీ సీఎం హర్షం

.. వివరాలు 2లో



హోలీ ప్రయాణికులకు

## దక్షిణ మధ్య రైల్వే కానుక

ప్రత్యేక రైళ్ల సర్వీసులు పొడిగింపు

రద్దీని దృష్టిలో ఉంచుకుని కీలక మార్గాల్లో పొడిగింపు

.. వివరాలు 2లో

### తెలంగాణ జర్నలిస్టులకు

# శుభవార్త

అక్రిడిటేషన్ల కోసం స్టేట్ మీడియా కమిటీ ఏర్పాటు

అక్రిడిటేషన్ రూల్స్ - 2025 అమలుకు ప్రభుత్వం శ్రీకారం

టీయూడబ్ల్యూజే, టీయూజే, టీజేఏ, టీడబ్ల్యూజేఎఫ్ లకు చోటు




05




### మహిళల భద్రతకు

# పెద్దపీట

నేడే షీ-బాక్స్ జాతీయ సదస్సు

5

- విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర మంత్రిత్వ శాఖ సమావేశం
- పోష్ చట్టం అమలుపై ప్రత్యేక దృష్టి
- ఆన్‌లైన్ ఫిర్యాదులు, రియల్ టైమ్ ట్రాకింగ్‌పై అవగాహన

### కరీంనగర్ కార్పొరేషన్

# బీజేపీ కైవసం

- బండి సంజయ్ విజయ గర్జన
- స్పష్టమైన మెజారిటీతో బీజేపీ జోరు
- కుమ్మక్కు రాజకీయాలపై ఘాటు వ్యాఖ్యలు

05





## తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష

సీపీఐకి కేటీఆర్ ఓపెన్ ఆఫర్

పల్లె, పట్టణ ప్రజలు ఇచ్చిన తీర్పుపై కేటీఆర్ విశ్లేషణ

హంగ్ మున్సిపాలిటీలపై ఫోకస్

.. వివరాలు 2లో

### వాహనదారులకు కేంద్రం

# భారీ ఊరట

- ఎక్స్‌ప్రెస్‌వేలపై 25 శాతం టోల్ తగ్గింపు
- ఫిబ్రవరి 15 నుంచే అమలులోకి
- రానున్న కొత్త టోల్ రేట్లు



05



### మున్సిపల్ పోరులో కాంగ్రెస్

# అఖండ విజయం

116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో జైత్రయాత్ర

05

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావోద్వేగ పోస్ట్

# చిన్న పత్రికలకు అక్రిడిటేషన్ అగ్నిపరీక్ష






**అర్హత ఉన్నా అందని గుర్తింపు**

**ఆందోళనలో ఎడిటర్లు**

**జీవోలో ఉన్నా అమలులో జాప్యం**

**ఏంపాన్నెల్మెంట్ లేక ఆర్థిక సంక్షోభంలో చిన్న మీడియా**

**మంత్రి పొంగులేటి గారూ.. న్యాయం చేయండి**

**మంత్రికి ఎడిటర్ల విజ్ఞప్తి**

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉంటూ, క్షేత్రస్థాయి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే చిన్న పత్రికల మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం కొత్త అక్రిడిటేషన్ నిబంధనలు తీసుకువచ్చినప్పటికీ, అమలులో జరుగుతున్న జాప్యం మరియు అధికారుల ఉదాసీనత వల్ల వందలాది మంది చిన్న పత్రికల ఎడిటర్లు, జర్నలిస్టులు రోడ్డున పడే పరిస్థితి నెలకొంది.

### చిన్న పత్రికల పట్ల చిన్నచూపు ఎందుకు?

ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం. 252 (తర్వాత సవరించిన 103) ప్రకారం అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. అయితే, ఇట్టి జీఓ లోని పేజీ నెంబర్ 6.. పేరా 5(డి) ప్రకారం రిజిస్ట్రేషన్ ఐన ప్రతీ పత్రిక ఎడిటర్ కు ఒక కార్డు జారీ చేయబడుతుంది అని ఉన్నప్పటికీ.. ఈ నిబంధనను అమలు చేయడం లేదు. ఈ పరిస్థితి చిన్న పత్రికల పట్ల ప్రభుత్వం చూపుతున్న చిన్న చూపుకు అద్దం పడుతున్నట్లుగా ఎడిటర్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఏంపాన్నెల్మెంట్ ఊసేది?:

కొత్త పత్రికలకు ఏంపాన్నెల్మెంట్ (ప్రభుత్వ ప్రకటనల గుర్తింపు) ప్రక్రియ నిలిచిపోవడంతో చిన్న పత్రికల ఎడిటర్లు ఆర్థికంగా కుదేలవుతున్నారు. పత్రికా నిర్వహణ ఖర్చులు భరించలేక, యాడ్స్ రాక ఎంతో మంది ఎడిటర్లు అప్పుల పాలవుతున్నారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఏంపాన్నెల్మెంట్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని ఎడిటర్ల సంఘం డిమాండ్ చేస్తోంది.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఎడిటర్ల విజ్ఞప్తి:

జీవో లోని నిబంధన అమలు చేయాలి

ఏంపాన్నెల్మెంట్ దరఖాస్తులను పరిష్కరించాలి

చిన్న పత్రికల సమస్యలను మొదటి నుంచి సానుకూలంగా వింటున్న సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఈ విషయంలో నేరుగా జోక్యం చేసుకోవాలని ఎడిటర్లు కోరుతున్నారు.

### వారి ప్రధాన విన్నపాలు ఇవే:

స్పెషల్ డెస్క్: జీవో లో ఉన్న నిబంధన ప్రకారం చిన్న పత్రికల అక్రిడిటేషన్ల జారికి కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలి

### ఏంపాన్నెల్మెంట్ విండో:

నిలిచిపోయిన ఏంపాన్నెల్మెంట్ ప్రక్రియను వెంటనే ప్రారంభించి, చిన్న పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు అందేలా చూడాలి.

పారదర్శకత: అక్రిడిటేషన్ కమిటీలో చిన్న పత్రికల ప్రతినిధులకు సరైన ప్రాధాన్యత ఇచ్చి, అధికారుల ఏకపక్ష నిర్ణయాలకు అడ్డుకట్ట వేయాలి. చిన్న పత్రికలు కేవలం కాగితాలు కావు.. అవి ప్రజల గొంతుకలు." ప్రభుత్వం వెంటనే స్పందించి చిన్న పత్రికల ఎడిటర్ల ఆందోళనను దూరం చేయకపోతే, గ్రామీణ స్థాయిలో సమాచార వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉంది. ప్రజా ప్రభుత్వం అనిపించుకుంటున్న ప్రస్తుత సర్కారు, చిన్న పత్రికలకు అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైంది.

---

# మేడారం జాతర ఆదాయం రూ. 13.25 కోట్లు

**అంచనాలు తలకిందులు..**

**స్వల్పంగానే పెరిగిన హుండీ రాబడి**





వరంగల్, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం సమ్మక్క–సారలమ్మ మహాజాతర హుండీ లెక్కింపు ప్రక్రియ ముగిసింది. వారం రోజుల పాటు హనుమకొండలోని టీటీడీ కళ్యాణ మండపంలో పటిష్ట భద్రత నడుమ కొనసాగిన ఈ లెక్కింపులో దేవతలకు భక్తులు సమర్పించుకున్న కానుకల వివరాలను దేవాదాయ శాఖ అధికారికంగా వెల్లడించింది.

### లెక్కింపు వివరాలు - ఒక విశ్లేషణ:

మొత్తం 828 హుండీలను లెక్కించగా, రూ. 13,25,83,269 నగదు ఆదాయం సమకూరింది. గత జాతర (2024)లో వచ్చిన రూ. 12.45 కోట్లతో పోలిస్తే ఇది స్వల్ప పెరుగుదల మాత్రమే. అయితే, ప్రభుత్వం మరియు దేవాదాయ శాఖ ముందుగా అంచనా వేసిన రూ. 40 కోట్లకు ఈ ఆదాయం చాలా దూరంలో ఉండిపోవడం గమనార్హం.

ఆదాయ పంపిణీ: నిబంధనల ప్రకారం హుండీ ద్వారా వచ్చిన ఆదాయంలో 33 శాతం మేడారం గ్రామ పంచాయతీకి కేటాయిస్తారు. మిగిలిన మొత్తం రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు చేరుతుంది.

### గత జాతరల ఆదాయ ప్రస్థానం:

గడిచిన దశాబ్ద కాలంలో మేడారం హుండీ ఆదాయం క్రమంగా పెరుగుతూ వస్తోంది:

2018: రూ. 8.14 కోట్లు
2020: రూ. 9.87 కోట్లు
2022: రూ. 11.45 కోట్లు
2024: రూ. 12.45 కోట్లు
2026: రూ. 13.25 కోట్లు

### అంచనాలు ఎందుకు తప్పాయి?

ఈసారి రికార్డు స్థాయిలో భక్తులు తరలిరావడం, హుండీల సంఖ్యను 540 నుంచి 828కి పెంచడంతో ఆదాయం భారీగా ఉంటుందని అధికారులు భావించారు.

హుండీల విస్తరణ: గద్దెల వద్ద 588, పగిడిద్దరాజు–గోవిందరాజు వద్ద 152 హుండీలను ఏర్పాటు చేశారు.

భక్తుల మొక్కులు: నగదుతో పాటు పెద్ద ఎత్తున విదేశీ కరెన్సీ, బంగారం, వెండి ఆభరణాలు లభించాయి.

వస్తు రూపేణా కానుకలు: భక్తులు సమర్పించిన బియ్యం, బెల్లం (బంగారం) వంటి వాటిని తూకం వేసి ప్రత్యేక టెండర్ల ద్వారా విక్రయించనున్నారు.

### పకడ్బందీగా లెక్కింపు ప్రక్రియ:

దేవాదాయ శాఖ అధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణలో సుమారు 500 మంది సిబ్బంది మరియు వాలంటీర్లు ఈ లెక్కింపులో పాల్గొన్నారు. పారదర్శకత కోసం లెక్కింపు హాల్ మొత్తాన్ని సీసీటీవీ కెమెరాల నిఘాలో ఉంచారు. భారీగా భక్తులు వచ్చినప్పటికీ ఆదాయం అంచనాల మేరకు రాకపోవడంపై ప్రస్తుతం చర్చ జరుగుతోంది.

# ఓట్ల లెక్కింపు పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి

**10 టేబుల్స్ కౌంటింగ్ నిర్వహణకు 10 టేబుల్స్ ఏర్పాటు**

**3 రౌండ్లలో ప్రక్రియ పూర్తి**





భూపాలపల్లి, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ క్రీడా మైదానం ఫంక్షన్ హాలులో శుక్రవారం నిర్వహించిన పురపాలక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్, సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి పరిశీలించారు. మొత్తం 10 టేబుల్స్ వద్ద నిర్వహించిన ఓట్ల లెక్కింపును టేబుల్ వారీగా సమీక్షించి, సిబ్బందికి తగు సూచనలు, సలహాలు జారీ చేశారు. లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా కొనసాగాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపుకు సంబంధించి 10 మంది ఆర్ఓలు, 12 మంది టేబుల్ సూపర్‌వైజర్లు, 20 మంది అసిస్టెంట్లు, ఇతర సిబ్బంది 40 మందిని నియమించినట్లు తెలిపారు. మొత్తం లెక్కింపు ప్రక్రియను 3 రౌండ్లుగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. అధికారుల సమన్వయంతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తి కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఎన్నికల అధికారి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు.

# చైత్యభూమి, రాజగృహాలను సందర్శించిన జక్రాన్పల్లి మాల యోధులు



నిజామాబాద్, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): జక్రాన్ పల్లి మండల కేంద్రం లోగల ఎస్సీ మాల సంఘం సభ్యులు ముంబై మహానగరంలోని ఐతిహాసిక స్థలలైన అంబేద్కర్ సమాధిఐన చైత్యభూమి, అయన నివాసగృహం రాజగృహ, అనంతరం అంబేద్కర్ సతీమణి మాత రమాయి సమాధి త్యాగభూమి ప్రదేశాల్ని సందర్శించారు. వీరిని దగ్గరుండి సందర్శింప జేసిన వారిలో బి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి నాగ్ సేన్ మాలజీ, ఎంటిబిఎఫ్ నాయకులైన సుంకరి సదానంద్, గుర్రం నరేష్ మహరాజ్, కొండేటి గంగాధర్, గోలి జగన్, మూలనివాసి మాలజీ, గుజ్జేటి అశోక్ పద్మశాలి ఉన్నారు. ఈ సందర్భంగా జక్రాన్ పల్లి మాల సంఘం సభ్యులు పూలే అంబేద్కర్ల గడ్డ మీదికి విచ్చేసినందుకు ముంబైకర్లు నీలి కండువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగ్ సేన్ మాలజీ ఆయా సందర్శన స్థలాల వైభవశాలి చరిత్రలను విడమర్చి చెప్తూ, బాబాసాహెబ్ కోరుకున్న రాజ్యాధికారం దిశగా ఆలోచించి అయన ఆశయాల కోసం కృషి చేయాలని జాక్రాన్ పల్లి యోధులను కోరారు. ఇందులో జాక్రాన్ పల్లి మాల సంఘం నాయకులైన తలారి సతీష్, గోలి ప్రవీణ్ కుమార్, చెంగల దేవదానం, ఎం.రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రీట్మెంట్ నిమిత్తం వారికి 5 లక్షల ఎల్ఓసినీ ఎమ్మెల్యే నాగరాజు



వర్ధన్నపేట, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): సావర్తి రాజకుమార్ కుమారుడు ( రితీష్) అనారోగ్యంతో బాధపడుతు ట్రీట్మెంట్ నిమిత్తం వారికి 5 లక్షల ఎల్ఓసినీ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆదేశాలనుసారం డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఇంతియాజ్ అందజేయడం జరిగింది. ఈరోజు వర్ధన్నపేట నియోజకవర్గ 14వ డివిజన్ కారల్ మార్క్ నగర్ లోన్ నివసిస్తున్న సావర్తి రాజకుమార్ కుమారుడు రితీష్ గత కొంత కాలంగా 200 ఉండవలసిన కొలస్ట్రాల్ లెవెల్ 800 దాటడం వల్ల హార్ట్ లో టు హోల్స్ కుడిపోవడం జరిగింది దానితో వారు చాలా ఇబ్బంది పెడుతున్నారు. ట్రీట్మెంట్ నిమిత్తం ఐదు లక్షల వరకు అవుతుందని చెప్పగా. నీరు పేద కుటుంబానికి చెందినవారు వారి కుటుంబ పరిస్థితి నీ మన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకి మన డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఇంతియాజ్ తెలియజేశారు. దగ్గర ఉండి ఐదు లక్షల చెక్కును వెంటనే ఆ కుటుంబానికి అందజేసి వారిని త్వరగా హాస్పిటల్ కి వెళ్ళమని చెప్పడం జరిగింది. పేదల పెన్నిధి అయినటువంటి మన వర్ధన్నపేట కె.ఆర్ నాగరాజుకు మరియు డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఇంతియాజ్ కి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కారల్ మార్క్ నగర్ నగర్ గ్రామ అధ్యక్షులు ఆరేపల్లి లింగస్వామి, మరియు గ్రామ ప్రధాన కార్యదర్శి కాసోజ్వల వినయ్ పాల్గొనడం జరిగింది.

# పెంచిన మెస్సు బిల్లులను వెంటనే తగ్గించాలి

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి**

**విచారణ కమిటీపై విద్యార్థుల ఆగ్రహం**

**పరిపాలన భవనాన్ని ముట్టడించిన విద్యార్థులు**

**మంద శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి**



హనుమకొండ, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థులకు పెంచిన మెస్సు బిల్లులను తగ్గించాలని అలాగే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం రోజున యూనివర్సిటీలో విద్యార్థులతో కలిసి ర్యాలీగా వచ్చి యూనివర్సిటీ పరిపాలన భవనాన్ని ముట్టడించి ధర్నా నిర్వహించారు అనంతరం స్పందించిన యూనివర్సిటీ వీసీ ప్రతాప్ రెడ్డి రిజిస్టర్ రామచంద్రం యూనివర్సిటీ కమిటీ హాల్ లో విద్యార్థులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధర్నా చేసే క్రమంలో యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో ఫోన్లో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

మంద శ్రీకాంత్ మాట్లాడి విద్యార్థుల సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ అవినీతి పరులకు విచారణ కమిటీ అనుకూలంగా ఉంటూ వారికి కొమ్ము కాస్తుంది అని అన్నారు కాకతీయ యూనివర్సిటీలో గతంలో వచ్చిన అవినీతి ఆరోపణల మీద ఎస్ఎఫ్ఐ పోరాటాలు చేసిన క్రమంలో యూనివర్సిటీ వీసీ, రిజిస్టర్ స్పందించి ఈ విషయంపై నిజ నిర్ధారణ కోసం కొంతమంది సీనియర్ యూనివర్సిటీ అధ్యాపకులతో విచారన కమిటీ వేశారు. ఈ కమిటీ వేసి రెండు మూడు నెలలు గడుస్తున్న కూడా ఎవరు అవినీతిపరులో యూనివర్సిటీ విచారణ కమిటీ తెలుపలేదన్నారు యూనివర్సిటీలో ఉన్నటువంటి హాస్టల్స్ డైరెక్టర్ అలాగే జేడీలు విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా వారికి సరైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా యూనివర్సిటీ యొక్క డబ్బులను వారి యొక్క సొంత అవసరాలకు వాడుకొని తప్పుడు లెక్కలు చూపిస్తున్నారు అన్న నేపథ్యంలో ఈ యొక్క విచారణ కమిటీ వేయడం జరిగిందన్నారు కిరాణా సామాను బియ్యం కట్టెలు వర్కర్స్ ఇలాంటి వాటిలో అవినీతి బాగా జరిగిందన్నారు దీనికోసం కమిటీని ఏర్పాటు చేసిన ఇంతవరకు వారు చేసింది ఏం లేదన్నారు ఒక్కో జెడి కి 50 వేల నుండి రెండు లక్షల వరకు అడ్వాన్స్ హాస్టల్ డైరెక్టర్ ఇచ్చారన్నారు వారు విద్యార్థుల సమస్యల ను పట్టించుకోకుండా వారికి ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తూ ప్రశ్నిస్తున్న విద్యార్థులను బెదిరిస్తున్నారు కామన్ మెస్ లో అనేకమైన సమస్యలు ఉన్నాయన్నారు ఉదయం పూట విద్యార్థులు టిఫిన్ చేసిన తర్వాత టీ త్రాగేందుకు గ్లాసులు కూడా లేవన్నారు. అలాగే టిఫిన్ కూడా టైం కు పెట్టడం లేదన్నారు అంతే కాకుండా మధ్యాహ్నం పూట రాత్రి భోజనం చేసే సమయంలో స్టీల్ ప్లేట్లు సరిపడా లేకపోవడంతో ప్రతి రోజు పేపర్ ప్లేట్లతో విద్యార్థులకు భోజనం పెడుతున్నారన్నారు మెనూ ప్రకారం కూడా విద్యార్థులకు భోజనం పెట్టడం లేదన్నారు కామన్ మెస్ లో వర్కర్స్ కొరత ఉంది అన్నారు ఒక్కో రోజు త్వరగా టిఫిన్ భోజనం కూరలు అయిపోతున్నాయి అన్నారు. అలాగే కొంత మంది జేడీలు వారు చెప్పిన మాట వినకుంటే కేర్ టేకర్స్ ను బెదిరిస్తున్నారు. ఇంత జరుగుతున్న విచారణ కమిటీ ఏం చేస్తుంది అని అన్నారు. ఈ విషయంపై వెంటనే యూనివర్సిటీ వీసీ రిజిస్టర్ స్పందించి అవినీతిపరులు ఎవరో తెల్చి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు లేదంటే విద్యార్థుల ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాకతీయ యూనివర్సిటీలో ఉద్యమాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని సందర్భంగా యూనివర్సిటీ అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థులు రణదీప్ సురాజ్ నాని సందీప్ కళ్యాణ్ పవన్ రాకేష్ రెడ్డి అరుణ్ నాగరాజ్ పవన్ అరుణ్ అవినాష్ పవన్ కుమార్ సాయి మహేష్ సాయి తదితరులు పాల్గొన్నారు






# ములుగు మున్సిపల్ పోరులో 'కాంగ్రెస్' జోరు

**12 వార్డుల్లో ఘన విజయం**

ములుగు, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): ములుగు కొత్త మున్సిపాలిటీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ శుక్రవారం ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో మొత్తం 20 వార్డులకు సంబంధించిన ఫలితాలను అధికారులు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిపత్యాన్ని ప్రదర్శించి 12 వార్డులను కైవసం చేసుకోగా.. బీఆర్ఎస్ 5, బీజేపీ 1, స్వతంత్ర అభ్యర్థులు 2 చోట్ల విజయం సాధించారు.

**కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య కౌంటింగ్**

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వయంగా కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లను తెరిచి, కట్టుదిట్టమైన భద్రత మధ్య ఓట్ల లెక్కింపు చేపట్టారు. అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, మరియు ఎన్నికల పరిశీలకులు గంగాధర్ కౌంటింగ్ హాల్‌ను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

| వార్డు నం. | విజేత పేరు | పార్టీ | మెజారి |
|---|---|---|---|
| 1 | ఏ. పద్మ | కాంగ్రెస్ | 270 |
| 2 | కె. లక్ష్మి | బీఆర్ఎస్ | 67 |
| 3 | ఓ. వసంత | కాంగ్రెస్ | 212 |
| 4 | జి. పావని | కాంగ్రెస్ | 67 |
| 5 | జి. దివ్య | కాంగ్రెస్ | 99 |
| 6 | సి.హెచ్. చంద్రకళ | కాంగ్రెస్ | 08 |
| 7 | బి. సునీత | బీఆర్ఎస్ | 62 |
| 8 | ఎస్. స్వాతి | కాంగ్రెస్ | 64 |
| 9 | వాణి | స్వతంత్ర | 40 |
| 10 | జి. సుస్మిత | కాంగ్రెస్ | 211 |
| 11 | కె. నవీన్ | కాంగ్రెస్ | 129 |
| 12 | పోరిక రాజు | స్వతంత్ర | 21 |
| 13 | సి.హెచ్. సాంబయ్య | కాంగ్రెస్ | 70 |
| 14 | షాహిన్ మీర్జా | కాంగ్రెస్ | 161 |
| 15 | రేసోజు పద్మ | బీఆర్ఎస్ | 140 |
| 16 | మహమ్మద్ కుతుబుద్దీన్ | కాంగ్రెస్ | 25 |
| 17 | భారత్ కుమార్ గోనెల | బీఆర్ఎస్ | 23 |
| 18 | బైకని అనూష | బీఆర్ఎస్ | 97 |
| 19 | పొడల ఓం ప్రకాష్ | కాంగ్రెస్ | 04 |
| 20 | కొత్త సురేందర్ | బీజేపీ | 38 |

**ఉత్కంఠ రేపిన ఫలితాలు**

6వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి చంద్రకళ కేవలం 8 ఓట్ల స్వల్ప మెజారిటీతో గెలవగా, 19వ వార్డులో ఓం ప్రకాష్ 4 ఓట్ల అతి తక్కువ మెజారిటీతో విజయం సాధించి ఉత్కంఠ రేకెత్తించారు. మరోవైపు 1వ వార్డులో పద్మ (270), 3వ వార్డులో వసంత (212), 10వ వార్డులో సుస్మిత (211) భారీ మెజారిటీలతో విజయం సాధించారు. కౌంటింగ్ అనంతరం గెలుపొందిన అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారులు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ రమేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికల లెక్కింపు ప్రక్రియ

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

జనగామ జిల్లా, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): శుక్రవారం జనగామ, స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు సరళి విజయవంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. స్టేషన్గన్పూర్ 18 వార్డులకు, జనగామ మున్సిపాలిటీ లో 30 వార్డులకు జరిగిన ఎన్నికలు, కౌంటింగ్ సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు కృషిచేసిన జిల్లా యంత్రాంగాన్ని కలెక్టర్ అభినందించారు. అలాగే ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహకరించిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జనగామ మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు బీఈడీ కాలేజ్ హైదరాబాదు రోడ్డులో అలాగే స్టేషన్గన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల ఓట్ల లెక్కింపు పల్లగుట్ట క్రాస్ రోడ్డులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల, కాలేజ్ నందు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సాధారణ అబ్జర్వర్ నరసింహారెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అలాగే అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ పర్యవేక్షణలో కౌంటింగ్ సరళి పారదర్శంగా, నిష్పక్షపాతంగా ముగిసింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా నిర్వహించుటకు జనగామ మున్సిపాలిటీలో 30



టేబుల్స్ అలాగే స్టేషన్గన్పూర్ లో 18 టేబుల్స్ ఏర్పాటు చేసి కౌంటింగ్ సూపర్వైజర్లను, అసిస్టెంట్ కౌంటింగ్ సూపర్వైజర్లను నియమించారు. ఓట్ల లెక్కింపు పూర్తి అయిన పిదప గెలుపొందిన అభ్యర్థులకు అధికారులు ఎన్నికైనట్లు ధ్రువ పత్రాలను అందించారు. కౌంటింగ్ పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేసి, డిసిపి రాజమహేంద్ర నాయక్ ఇతర ఉన్నత పోలీసు అధికారులు పర్యవేక్షించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయినందున బ్యాలెట్ బాక్స్ లను స్ట్రాంగ్ రూములలో భద్రపరచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు

# ఇది ప్రజా విజయం : మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వానికి ప్రజలిచ్చిన ఆశీర్వాదం అఖండ విజయాన్ని కట్టబెట్టిన ప్రజలకు కృతజ్ఞతలు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసుకోవడం పట్ల రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం కేవలం రాజకీయ పార్టీదే కాకుండా, ఇది ప్రజల విజయం, తెలంగాణ ప్రభుత్వ పథకాల విజయం అని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసం, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై ఉన్న నమ్మకానికి ఈ ఫలితాలు నిదర్శనమని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని, ప్రజా పాలనకు అఖండ మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీని ఆదరించారని మంత్రి అన్నారు. ముఖ్యంగా పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, పారదర్శక పాలన, అవినీతి రహిత వ్యవస్థ, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన వంటి అంశాలు ఈ విజయానికి ప్రధాన కారణాలని వివరించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన కౌన్సిలర్లు,




కార్పొరేటర్లందరికీ మంత్రి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పని చేయాలని, ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు పట్టం కట్టారని మంత్రి పేర్కొన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రివర్గం సమిష్టి కృషి ఫలితమే ఈ ఘన విజయం సాధ్యమైందని అన్నారు. పారదర్శక పాలన, వేగవంతమైన అభివృద్ధి, ప్రజలకు దగ్గరగా ఉన్న ప్రభుత్వం అనే నినాదంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే ధోరణి, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వల్లే పట్టణ ప్రజలు మరోసారి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారని అన్నారు. పురప్రజలు అందించిన ఆశీర్వాదాన్ని బాధ్యతగా స్వీకరిస్తూ, వచ్చే మూడు సంవత్సరాల్లో మరింత అభివృద్ధి, మరింత సంక్షేమం అందించే దిశగా కట్టుబడి పనిచేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యమని, ప్రతి పట్టణం అభివృద్ధి దిశగా దూసుకెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు.

# వడ్డేపల్లిలో కవిత పార్టీ గెలుపు

## కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు షాక్

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలంగాణ రాజకీయాల్లో బోణి కొట్టారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆమె మద్దతుదారులు సత్తా చాటారు. భారీ విజయం సాధించటమే కాకుండా ఏకంగా ఓ మున్సిపాలిటీని కైవసం చేసుకున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని వడ్డేపల్లి మున్సిపాలిటీని కవిత మద్దతుదారులు దక్కించుకున్నారు. ఇక్కడ మొత్తం 10 వార్డులు ఉండగా.. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీ చేసిన కవిత మద్దతుదారులు ఏకంగా 8 వార్డులను కైవసం చేసుకున్నారు. మిగిలిని రెండు స్థానాల్లో అధికార కాంగ్రెస్ 1, బీఆర్ఎస్ 1 వార్డు గెలుచుకున్నారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఓచోట ఆసక్తికరమైన ఫలితం వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధిస్తుండగా.. జోగులాంబ గద్వాల జిల్లాలోని వడ్డేపల్లి మున్సిపాలిటీ రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది. వడ్డేపల్లి మున్సిపాలిటీని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సొంతం చేసుకుంది. ఇతర చోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య హోరాహోరీ పోరు సాగుతుంటే, వడ్డేపల్లిలో మాత్రం ఫలితం విభిన్నంగా వచ్చింది. ఇక్కడి ఓటర్లు అందరి అంచనాలను తలకిందులు చేస్తూ వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి విజయాన్ని అందించారు. మొత్తం 10 వార్డులు ఉన్న ఈ మున్సిపాలిటీలో ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు ఏకంగా 8 స్థానాల్లో విజయం సాధించి తమ సత్తా చాటారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కేవలం ఒక్కో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన పార్టీల హవా కొనసాగుతున్న తరుణంలో, ఒక చిన్న పార్టీ ఈ స్థాయిలో మెజారిటీ సాధించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ



జాగృతి అధ్యక్షురాలు కవిత ఈ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులకు మద్దతు తెలిపారు. దాంతో ఇక్కడ ఫలితాల్లో సీన్ రివర్స్ అయింది. అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారమే ఎజెండాగా బరిలోకి దిగిన ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రధాన పార్టీలను కాదని, స్థానికంగా అందుబాటులో ఉండే నేతలకే ఓటర్లు పట్టం కట్టారు. ఈ విజయంతో వడ్డేపల్లిలో ఫార్వర్డ్ బ్లాక్ శ్రేణులు భారీ ఎత్తున సంబరాలు నిర్వహిస్తున్నాయి. ఈ ఫలితం రాష్ట్రంలోని ఇతర మున్సిపాలిటీలకు ఒక విభిన్నమైన సందేశాన్ని పంపినట్లయ్యింది. ప్రస్తుతానికి కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది.

నేరేడుచర్ల, హాలియా, నందికొండ, హుజూర్‌నగర్, చండూరు, భూత్పూర్, ధర్మపురి, భీంగల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, మంథని, చొప్పదండి, సుల్తానాబాద్, మరిపెడ, డోర్నకల్, అశ్వారావుపేట, కొడంగల్, నారాయణ ఖేడ్, స్టేషన్ ఘన్‌పూర్ లలో కాంగ్రెస్ విజయం సాధించింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ గడ్డపోతారం, ఇంద్రేశం, అయిజ, తొర్రూర్‌లలో గెలుపొందింది. గద్వాల జోగులాంబ జిల్లాలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఫార్వర్డ్ బ్లాక్ నెగ్గింది. భైంసా మున్సిపాలిటీలో ఎంఐఎం విజయం సాధించింది.

# కమ్యూనిస్టులకు కాంగ్రెస్‌కి ఎక్కడ చెడింది?

## మిత్రపక్షాల్లో అసంతృప్తి చర్చనీయాంశం




ఖమ్మం, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాజకీయాల్లో తాజా పరిణామాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల మద్దతుతో అధికారంలోకి వచ్చినప్పటికీ, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు విషయంలో భాగస్వామ్య పార్టీల్లో అసంతృప్తి నెలకొన్నట్లు సమాచారం. సీటు పంపకాలు, స్థానిక నాయకత్వ సమన్వయం, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యంపై కొన్ని వర్గాల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ పరిణామాలు రాబోయే ఎన్నికల సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మిత్రపక్షాల మధ్య చర్చలు కొనసాగుతున్నప్పటికీ, భవిష్యత్ రాజకీయ దిశపై స్పష్టత రానున్న రోజుల్లో తెలుస్తుందని భావిస్తున్నారు.

# ఆదిలాబాద్ సరిహద్దులో ఎలుగుబంటి దాడి

## ఒకరు మృతి, ఏడుగురికి తీవ్ర గాయాలు





ఆదిలాబాద్, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఎలుగుబంటి దాడి కలకలం రేపింది. వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన ఎనిమిది మందిపై అకస్మాత్తుగా ఎలుగుబంటి దాడి చేయడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉండగా, మిగిలిన ఆరుగురు గాయాలతో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన తెలంగాణ సరిహద్దుకు సమీప ప్రాంతంలో చోటుచేసుకోవడంతో ఆదిలాబాద్ జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. అటవీశాఖ సిబ్బంది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గస్తీ నిర్వహిస్తున్నారు. గ్రామస్తులు రాత్రివేళల్లో బయటకు వెళ్లవద్దని, రైతులు ఒంటరిగా పొలాలకు వెళ్లకూడదని సూచించారు. ఎలుగుబంటి కదలికలను పర్యవేక్షిస్తూ ప్రజలకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

# ట్రెస్మా ప్రీమియర్ లీగ్ మ్యాచ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): మారుతున్న కాలానుగుణంగా చిన్న వయస్సు లోనే అనారోగ్యంకు గురవుతున్నామని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో ట్రెస్మా ప్రయివేట్ స్కూల్స్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ. మంచి ఆరోగ్యమే నెటి మన విజయమని అభివృద్ధి అని అన్నారు. చిన్న వయస్సులోనే అనారోగ్యం గురవుతున్నామని, మనది మనకు తెలియని పరిస్థితి లో మనం ఉన్నామని చెప్పారు. అలాంటి ఈ కాలంలో శారీరక, మానసిక ప్రశాంతత అవసరమని, అందుకు క్రీడలను అలవాటు చేసుకోవాలన్నారు. మన చదువు తోనే నాలడ్జ్ ను పెంపొందించుకోవాలన్నారు. చదువు కావాలిఫికేషన్ కొరకు కాదు.. నాలెడ్జ్ కొరకు చదువు కోవాలన్నారు. ఆన్ లైన్ గేమ్స్ కు, ఏఐ లాంటి యాప్ లకు దూరంగా ఉండాలని సూచించారు. చిన్న తనం నుండే వ్యాయామం క్రీడలు దినచర్యగా మార్చుకోవాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటామని చెప్పారు. ట్రెస్మా ఆధ్వర్యంలో క్రికెట్ మ్యాచ్ ఏర్పాటు చేయడం విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తికీ నిదర్శనమని. ఉపాధ్యాయులు క్రీడలు ఆడుతూ విద్యార్థుల్లో చదువు తో పాటు ఆటలు పై ద్రుష్టి పెట్టడం మంచి పరిణామమని చెప్పారు.

# నేషనల్ ఎస్సీ, ఎస్టీ హబ్ అవగాహన కార్యక్రమం





జనగామ, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): మండల పరిషత్ కార్యాలయం, లింగాల గణపురం నందు నేషనల్ ఎస్సీ/ఎస్టీ హబ్ పై అవగాహన కార్యక్రమం జిల్లా పరిశ్రమల కేంద్రం మరియు వ్యవస్థాపకత అభివృద్ధి కేంద్రం వారి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీ శివకృష్ణ ఠాగూర్ మరియు ఎంపీడీవో శ్రీ శివశంకర్ రెడ్డి హాజరయ్యారు. ఎంపీడీవో శివశంకర్ రెడ్డి మరియు జనరల్ మేనేజర్ జిల్లా పరిషత్ కేంద్రం శ్రీ శివకృష్ణ ఠాగూర్ సార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర పథకాలను ఎస్సీ ఎస్టీలు ఉపయోగించుకొని ప్రయోజనాలు పొందాలని కోరారు. కార్యక్రమంలో వక్తలుగా నల్ల అశోక్ మరియు గడ్డం మనోజ్ కుమార్ పాల్గొన్నారు. నల్ల అశోక్ వ్యవస్థాపకత అభివృద్ధి, వ్యాపార నైపుణ్యాలు మరియు స్వయం ఉపాధి అవకాశాలపై విస్తృతంగా వివరించారు. గడ్డం మనోజ్ కుమార్ National SC-ST Hub పథకం లక్ష్యాలు, ప్రయోజనాలు మరియు ఎస్సీ/ఎస్టీ యువతకు అందుబాటులో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఈడీసీ మేనేజర్ చీటూరి సతీష్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. అసిస్టెంట్ మేనేజర్ వడ్లూరి ఫిలిప్ కూడా పాల్గొన్నారు.

# వరంగల్‌కు 'గతి శక్తి' వరం

## తిమ్మాపూర్‌లో మల్టీ మోడల్ కార్గో టెర్మినల్ ప్రారంభం



వరంగల్, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో సరుకు రవాణా రంగానికి ఊపునిచ్చే కీలక ప్రాజెక్టుగా వరంగల్ సమీప తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ పరిధిలో మల్టీ మోడల్ కార్గో టెర్మినల్ నిర్మాణం ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వ పీఎం గతి శక్తి పథకం కింద ఈ ప్రాజెక్టు చేపట్టబడుతోంది. ఈ టెర్మినల్ ద్వారా భారీ కంటైనర్లను సులభంగా హ్యాండిల్ చేసే సదుపాయాలు కల్పించబడనున్నాయి. ట్రక్కుల నుంచి రైళ్లకు సరుకు మార్పిడి వేగంగా జరిగేలా ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. గోదాములు, లాజిస్టిక్స్ పార్కుల అభివృద్ధికి కూడా ఇది దోహదం చేయనుంది. వరంగల్, హనుమకొండ పరిసర ప్రాంతాల్లో గ్రానైట్, వరి, పత్తి, మిర్చి వంటి ఉత్పత్తులు పెద్ద ఎత్తున ఉత్పత్తి అవుతున్నాయి. ఇప్పటివరకు సరుకు రవాణా కోసం హైదరాబాద్‌పై ఆధారపడాల్సి వచ్చేది. కొత్త టెర్మినల్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ జిల్లాలకు రవాణా ఖర్చులు తగ్గడంతో పాటు వ్యాపార కార్యకలాపాలు విస్తరించే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభమైతే వరంగల్ వాణిజ్యపరంగా మరింత ప్రాధాన్యం పొందే అవకాశం ఉందని ావిస్తున్నారు.

# తెలంగాణ జర్నలిస్టులకు శుభవార్త

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల మంజూరు ప్రక్రియను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు స్టేట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీని ఏర్పాటు చేస్తూ సమాచార, పౌర సంబంధాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్, 2025 ప్రకారం ఈ కమిటీ పనిచేయనుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కమిటీలో ప్రభుత్వం, వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులకు చోటు కల్పించారు. కమిటీకి మీడియా అకాడమీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ అధ్యక్షత వహించనున్నారు. కో-చైర్మన్‌గా సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఉంటారు. జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధుల నుంచి తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్, తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు సభ్యులుగా ఉండనున్నారు. ప్రింట్ మీడియా సంస్థల ప్రతినిధులుగా ఈనాడు నుంచి ఎ. రంగారావు, సియాసత్ నుంచి అమీర్ అలీ ఖాన్, దిశ డైలీ నుంచి బ్యూరో చీఫ్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, పొద్దు నుంచి బైస రామదేవిలను సభ్యులుగా నియమించారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియా (ఎ6) నుంచి మురళీకృష్ణ, ఫోటో జర్నలిస్ట్స్ (డెక్కన్ క్రానికల్) నుంచి బి.హెచ్.కె. గాంధీ, వీడియో జర్నలిస్ట్స్ నుంచి బిగ్ టీవీ నాగేశ్వరరావు, మహిళా జర్నలిస్టులుగా ఎన్టీవీ నుంచి రాధిక, ది హిందూ నుంచి స్వాతి వడ్లమూడి, చివరగా డెస్క్ జర్నలిస్ట్స్ ప్రతినిధిగా ఆంధ్రజ్యోతి నుంచి బి. శ్రీనివాస్ రావు వ్యవహరించనున్నారు.




**ఇతర కీలక సభ్యులు, బాధ్యతలు**

హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రతినిధి, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు, టీజీఆర్‌టీసీ ప్రతినిధి, దక్షిణ మధ్య రైల్వే ప్రతినిధి కూడా ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఐ అండ్ పీఆర్ శాఖ జాయింట్ డైరెక్టర్ ఈ కమిటీకి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

అర్హులైన జర్నలిస్టుల దరఖాస్తులను పరిశీలించి అక్రిడిటేషన్ కార్డులను జారీ చేసే బాధ్యతను ఈ కమిటీ నిర్వహిస్తుంది. అలాగే జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలకు ఆమోదం తెలిపే అధికారాన్ని ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్‌కు ప్రభుత్వం అప్పగించింది.

# తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష



హైదరాబాద్, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఎన్నికల్లో చాలా చోట్ల కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున అధికార దుర్వినియోగానికి పాల్పడిందని ఆరోపించారు. 117 స్థానాల్లో మాకు మంచి ఫలితాలు వచ్చాయన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ మాత్రమేనని మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఇప్పుడు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తేల్చి చెప్పారన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష అని పల్లే, పట్టణ ప్రజలు తేల్చారన్నారు. ఈ ఎన్నికల్లో సాధించిన ఉత్సాహంతోనే రాబోయే జడ్పీ, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో తలబడతామన్నారు. ఈ ఎన్నికల్లో వీరోచితంగా పోరాడిన బీఆర్ఎస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. 15 మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ స్పష్టమైన గెలుపొందామని, మరో 30 స్థానాల్లో హంగ్ ఉందని వీటిల్లో ఎలా వ్యహరించాలనేది స్థానిక నేతల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని నిర్ణయం తీసుకుంటామన్నారు. గద్వాలలో నాలుగు సార్లు రీకౌంటింగ్ చేసి చివరికి ఒక్క ఓటుతో గెలిచామని చెప్పుకుంటున్నామన్నారు.

**సీపీఐకి ఓపెన్ ఆఫర్:**

ఈ సందర్భంగా సీపీఐకి కేటీఆర్ అన్ కండిషనల్‌గా ఓఫెన్ ఆఫర్ ప్రకటించారు. కొత్తగూడెం కార్పొరేషన్‌లో హంగ్ పరిస్థితి ఏర్పడటంతో ఇక్కడ మేయర్ సీటు కోసం సీపీఐకి మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని చెప్పారు. సింగరేణి బొగ్గుకుంభకోణం మేము భయటపెట్టాక పెద్దపల్లి జిల్లా క్యాతన్ పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు సీపీఐ బహిరంగంగా మద్దతు ఇచ్చిందని దాంతో కొత్తగూడెంలో సీపీఐకి మేము మద్దతు ఇచ్చేందుకు సిద్ధమేనన్నారు. ఈ విషయాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో సైతం మాట్లాడానన్నారు. కాంగ్రెస్, బీజేపీని నిలువరించడం కోసం ఈ నిర్ణయాంతో ఉన్నామని కేటీఆర్ ప్రకటించారు.

# మున్సిపల్ పోరులో కాంగ్రెస్ అఖండ విజయం



హైదరాబాద్, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, ఏడు మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితం. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనం. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితం. అదేవిధంగా రాష్ట్రంలో రెండేళ్ల ప్రజాపాలన, పేద – మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారు. ఈ విజయం మా బాధ్యతను మరింత పెంచింది. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితమవుతూ భవిష్యత్‌లో ప్రతి మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్‌లను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# వాహనదారులకు కేంద్రం భారీ ఊరట

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): టోల్ వసూళ్లకు సంబంధించి రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఎక్స్‌ప్రెస్‌వేలపై వసూలు చేస్తున్న టోల్ ఫీజును తగ్గించాలని నిర్ణయించింది. ఇది 2026 ఫిబ్రవరి 15 నుంచి అమలులోకి వస్తుందని వెల్లడించింది. కాగా నిర్మాణం పూర్తికాని లేదా కొంత భాగం మాత్రమే ప్రారంభించిన ఎక్స్‌ప్రెస్‌వేలపై వసూలు చేస్తున్న టోల్ ఫీజును 25 శాతం తగ్గించాలని మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. 2008లో అమలులోకి వచ్చిన జాతీయ రహదారుల ఫీజు నియమాలలో సవరణలు చేసి ఈ తగ్గింపును అమలులోకి తీసుకురానున్నారు. ఇప్పటివరకు ఎక్స్‌ప్రెస్‌వే పూర్తిగా అందుబాటులో లేకపోయినప్పటికీ ప్రయాణికులు ఎక్కువ టోల్ చెల్లించాల్సి వచ్చేది. రోడ్డు నిర్మాణం పూర్తికాకపోయినా ఎక్కువ ఫీజులు వసూలు చేయడం అనేది ప్రజలకు భారంగా మారింది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇప్పుడు టోల్ చెల్లింపులు తగ్గిస్తూ కొత్త నిర్ణయం తీసుకున్నారు. ఇక్కడ వాహనదారులు గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే 25 శాతం టోల్ ఫీజు తగ్గింపు అనేది శాశ్వతం కాదు. రోడ్డు నిర్మాణం పూర్తయిన తరువాత సాధారణ టోల్ ఫీజును వసూలు చేస్తారు. అంటే సాధారణ ఎక్స్‌ప్రెస్‌వే రేట్లు అమలులోకి వస్తాయి. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడానికి ప్రధాన కారణం ప్రజలను కొత్తగా నిర్మిస్తున్న ఎక్స్‌ప్రెస్‌వేలను ఉపయోగించేందుకు ప్రోత్సహించడమే. టోల్ ఫీజు తక్కువగా ఉంటే ఎక్కువ మంది ఆ మార్గాన్ని ఎంచుకునే అవకాశం ఉంది. దీంతో జాతీయ రహదారులపై ట్రాఫిక్ తగ్గుతుంది అని ప్రభుత్వం భావిస్తుంది.



# కరీంనగర్ కార్పొరేషన్ బీజేపీ కైవసం



హైదరాబాద్, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కరీంనగర్ కార్పొరేషన్‌ను బీజేపీ కైవసం చేసుకుందని అన్నారు. ఈ అద్భుత అవకాశాన్ని ఇచ్చిన ఓటర్లకు బండి సంజయ్ కృతజ్ఞతలు చెప్పారు. ఈ ఆనందం పట్టలేకపోతున్నా అని హర్షం వ్యక్తం చేశారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిపైనే పోరాటం చేశాం విజయం సాధించామని అన్నారు. కరీంనగర్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుమ్మక్కై విచ్చలవిడిగా డబ్బులు పంచాయి. కరీంనగర్‌కు సీఎం వచ్చారు, ఎంఐఎం బాస్ వచ్చారు మహామహులు కరీంనగర్‌లో ప్రచారం చేశారు. అయినా కరీంనగర్‌ను టచ్ చేయలేకపోయారు. 66 డివిజన్లలో 31 గెలిచాం, మద్దతు ఇవ్వడానికి ముగ్గురు ఇండిపెండెంట్లు రెడీగా ఉన్నారు. అభివృద్ధి కోసం మీతో కలిసి వస్తామని మరో ముగ్గురు టచ్‌లోకి వచ్చారు. కరీంనగర్‌ను అత్యంత అద్భుతంగా అభివృద్ధి చేస్తామని బండి సంజయ్ తెలిపారు.

# సేవాతీర్థ్ నుంచి ప్రధాని కొంగొత్త పాలన



న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): కొత్త ప్రధానమంత్రి కార్యాలయం(పీఎంఓ) "సేవాతీర్థ్" ప్రారంభం తర్వాత, కొత్త ఆఫీస్ నుంచి ప్రధాని నరేంద్రమోడీ కీలక పథకాన్ని ప్రారంభించారు. ప్రమాద బాధితులకు తక్షణ సాయం అందేందుకు రూ. 1.5 లక్షల నగదు రహిత చికిత్స కోసం పీఎం రహత్ పథకాన్ని ప్రారంభించేందుకు ప్రధాని మోడీ ఆమోదం తెలిపారు. ఈ స్కీమ్ ద్వారా ప్రమాద బాధితులకు రూ. 1.5 లక్షల వరకు నగదు లేకుండా చికిత్స లభిస్తుంది. తక్షణ వైద్య సహాయం లేకపోవడం వల్ల ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ఈ స్కీమ్ పనికొస్తుంది. ప్రధాని మోడీ ఈ స్కీమ్ తో పాటు మరికొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. వాటిలో లఖ్‌పతి దీదీ లక్ష్యాన్ని 6 కోట్లకు రెట్టింపు చేయడం, వ్యవసాయం మౌలిక సదుపాయాల నిధి వ్యయాన్ని రూ. 1 లక్ష కోట్ల నుంచి రూ. 2 లక్షల కోట్లకు రెట్టింపు చేయడం వంటి ఉన్నాయి. బ్రిటిష్ కాలం నుంచి ప్రధాని కార్యాలయానికి అడ్రస్‌గా ఉన్న సౌత్ బ్లాక్ ఇప్పుడు "సేవాతీర్థ్"కు మారింది. సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా ఈ కొత్త సముదాయాన్ని శుక్రవారం ప్రధాని ప్రారంభించారు. ఈ సముదయంలో పీఎంఓ తో పాటు కీలక మంత్రిత్వ శాఖల కార్యాలయాలు ఉంటాయి.

# మహిళల భద్రతకు పెద్దపీట

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 13 (తీన్మార్ న్యూస్): మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ నేడు న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో పని ప్రదేశంలో మహిళల భద్రతపై జాతీయ సమావేశం (షీ-బాక్స్) నిర్వహించనుంది. అన్ని రంగాలలోని మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన మరియు వేధింపులు లేని పని ప్రదేశాలను సృష్టించడం మరియు పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం మరియు పరిష్కారం) చట్టం, 2013 అమలును బలోపేతం చేయడం ఈ సమావేశం లక్ష్యం. కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రి అన్నపూర్ణ దేవి, సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ మరియు కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలు, రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల నుండి సీనియర్ ప్రభుత్వ అధికారులు ఈ సమావేశంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా జాతీయ పనిప్రదేశ భద్రతా ప్రతిజ్ఞ కూడా చేయిస్తారు. ఆగస్టు 2024లో మంత్రిత్వ శాఖ షీ-బాక్స్ పోర్టల్‌ను సురక్షితమైన, వినియోగదారు-స్నేహపూర్వక, బహుభాషా సింగిల్-విండో ప్లాట్‌ఫామ్‌గా ప్రారంభించింది, ఇది కఠినమైన గోప్యతతో, ఆన్‌లైన్ ఫిర్యాదు దాఖలు, సంబంధిత అంతర్గత లేదా స్థానిక కమిటీకి ఆటోమేటిక్ ఫార్వార్డ్ మరియు రియల్-టైమ్ ట్రాకింగ్‌ను అనుమతిస్తుంది, పోష్ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో వాటాదారులకు సహాయపడటానికి పారదర్శకత మరియు జవాబుదారీతనం పెంచడానికి వీలు కల్పిస్తుంది. ఈ పోర్టల్ వనరుల కేంద్రంగా పనిచేస్తుంది, కమిటీ వివరాలు, వార్షిక నివేదికలు మరియు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాలతో సహా సమ్మతి సంబంధిత సమాచారాన్ని అప్‌లోడ్ చేయడానికి కార్యాలయాలకు వీలు కల్పిస్తుంది.



# ఆసీస్‌కు షాకిచ్చిన జింబాబ్వే

## 23 పరుగుల తేడాతో విజయం

టీ20 వరల్డ్‌కప్‌లో సంచలన విజయం నమోదైంది. పటిష్ఠమైన ఆస్ట్రేలియాకు పసికూన జింబాబ్వే షాకిచ్చింది. కొలంబో వేదికగా శుక్రవారం ఆసీస్‌తో జరిగిన మ్యాచ్‌లో జింబాబ్వే 23 పరుగుల తేడాతో విజయం సాధించి సరికొత్త చరిత్ర సృష్టించింది. 170 పరుగుల ఛేదనలో ఆసీస్ 19.3 ఓవర్లలో 146 పరుగులకే పరిమితమైంది. జింబాబ్వే బౌలర్లలో బ్లెస్సింగ్ ముజర్బానీ 4, బ్రాడ్ ఇవాన్స్ 3, మసకజ్దా, ర్యాన్ బ్లర్ తలో వికెట్ దక్కించుకున్నారు. 170 పరుగుల ఛేదనలో కంగారూలకు పవర్? ప్లేలోనే కోలుకోలేని దెబ్బ తగిలింది. జింబాబ్వే బౌలర్ల దాటికి ఆసీస్ బ్యాటర్లు నిలవలేకపోయారు. రెండో ఓవర్ తొలి బంతికే జోష్ ఇంగ్లిష్ (8 పరుగులు)ను ముజర్బానీ ఔట్ చేసి జింబాబ్వేకు తొలి బ్రేక్ ఇచ్చాడు. అనంతరం స్వల్ప వ్యవధిలోనే కామెరూన్ గ్రీన్ (0), టిమ్ డేవిడ్ (0), ట్రావిస్ హెడ్ (17 పరుగులు) పెవిలియన్‌కు చేరారు. దీంతో 4.3 ఓవర్లకే ఆసీస్ 29- 4తో నిలిచింది. ఇలా పవర్ ప్లేలోనే పీకల్లోతు కష్టాల్లో మునిగిన ఆసీస్?ను గ్లెన్ మ్యాక్స్‌వెల్ (31 పరుగులు), మ్యాట్ రెన్‌షా (65 పరుగులు, 44 బంతుల్లో) ఆదుకున్నారు. ఈ ఇద్దరూ ఇంకో వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడుతూ స్కోర్ బోర్డును నడిపించారు. ఐదో వికెట్‌కు 75 పరుగులు జోడించారు. క్రీజులో మ్యాక్సీ- రెన్‌షా ఉండడంతో ఆసీస్ విజయంపై అనుమానాల్లేవ్. కానీ 15వ ఓవర్లో ర్యాన్ బర్ల్ జింబాబ్వేకు బ్రేక్ ఇచ్చాడు. అతడు క్రీజులో కుదురుకున్న మ్యాక్స్‌వెల్‌ను ఔట్ చేశాడు. ఆ తర్వతి ఓవర్లోనే కొత్త బ్యాటర్ మార్కస్ స్టాయినిస్ (6)ను మసకజ్దా పెవిలియన్ చేర్చాడు. దీంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. జింబాబ్వే విజయంపై ఆశలు చిగురించాయి. కానీ క్రీజులో రెన్?షా ఉండడంతో అటు ఆసీస్ కాస్త ధైర్యంగానే ఉంది. అయితే కంగారూలపై పైచేయి సాధించేందుకు జింబాబ్వేకు ఎంతో సమయం పట్టలేదు. పట్టువీడకుండా పోరాడిన జింబాబ్వే చివర్లోనూ వరుస వికెట్లు కూల్చి సంచలన విజయం నమోదు చేసింది. ఆసీస్ చివరి ఆరు వికెట్లను 40 పరుగులు వ్యవధిలోనే కోల్పోయింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లకు 169 పరుగులు చేసింది. బ్రియాన్ బెనెట్ (64 పరుగులులి) హాఫ్ సెంచరీతో రాణించగా, మరుమాని (35 పరుగులు), ర్యాన్ బ్లర్ (35 పరుగులు), సికిందర్ రజా (25 పరుగులు) ఆకట్టుకున్నారు. ఆసీస్ బౌలర్లలో స్టానియిస్, గ్రీన్ చెరో 1 వికెట్ పడగొట్టారు. టీ20 వరల్డ్?కప్?లో ఆసీస్‌కు షాకివ్వడం జింబాబ్వేకు ఇది రెండోసారి కావడం విశేషం. ఇప్పటిదాకా పొట్టికప్పులో ఆసీస్‌తో రెండుసార్లు తలపడగా రెండుసార్లూ జింబాబ్వేనే నెగ్గింది. ఇంతకుముందు 2007 వరల్డ్?కప్?లో కంగారూ జట్టుపై జింబాబ్వే నెగ్గింది. అలా టీ20 ప్రపంచకప్?లో ఆస్ట్రేలియాపై 100 శాతం స్ట్రైక్? రేట్?తో విజయాలు సాధించిన ఏకైక టీమ్?గా జింబాబ్వే రికార్డ్ సృష్టించింది. కాగా, ఈ మ్యాచ్?లో ముజర్బాని 4 వికెట్లు తీసి విజయంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడు టీ20ల్లో 100 వికెట్ల మైలురాయి అందుకున్నాడు. ఈ క్రమంలోనే అంతర్జాతీయ టీ20ల్లో 100 వికెట్లు పూర్తి చేసిన మూడో బౌలర్?గా ఘనత సాధించాడు.

# 15న భారత్, పాక్ మ్యాచ్







టీ20 ప్రపంచ కప్ 2026 లో అత్యంత ఆసక్తికరమైన మ్యాచ్ దగ్గర పడుతోంది. కొన్ని రోజుల కిందటి వరకు భారత్, పాకిస్తాన్ లీగ్ మ్యాచ్ జరుగుతుందా లేదా అని అంతా టెన్షన్ పడ్డారు. కానీ పాక్ ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో పాక్ జట్టు భారత్‌తో మ్యాచ్ ఆడేందుకే చెప్పింది. ఫిబ్రవరి 15న కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియంలో భారత్, పాకిస్తాన్ జట్లు తలపడేందుకు సిద్ధమవుతున్నాయి. ఇది గ్రూప్-ఎ లో జరుగుతున్న లీగ్ మ్యాచ్, కానీ ఫైనల్ మ్యాచ్ కంటే దాయాది జట్ల పోరు తక్కువ కాదు. ఈసారి టీ20 ప్రపంచ కప్‌ను భారత్, శ్రీలంక నిర్వహిస్తున్నాయి. భద్రత, రాజకీయ కారణాల వల్ల పాకిస్తాన్ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలో నిర్వహించేందుకు షెడ్యూల్ చేశారు. ఈ పరిస్థితిలో, భారత జట్టు తన మొదటి రెండు మ్యాచ్‌లను భారత్ వేదికగా ఆడింది. కానీ పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడేందుకు టీమిండియా జట్టు శ్రీలంకకు వెళుతుంది. రెండు మ్యాచ్ లలో నెగ్గిన భారత్ ఆదివారం తమ మూడో మ్యాచులో పాక్‌తో తలపడుతుంది. ప్రస్తుత టీ20 వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో భారత జట్టు అద్భుతమైన ఫామ్‌లో కనిపిస్తోంది. గెలిచిన రెండు మ్యాచ్‌లలో జట్టు కొన్ని లోపాలు కనిపించినా, తక్కువ సమయంలోనే వాటిని అధిగమించి ప్రత్యర్థి జట్లపై విజయాలు సాధించింది. బ్యాటింగ్‌లో దూకుడు, బౌలింగ్ అటాక్‌తో భారత్‌కు విజయాలు వస్తున్నాయి. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని జట్టు కప్పును నిలబెట్టుకునేలా కనిపిస్తోంది. ఫాస్ట్ బౌలింగ్‌లో జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ ప్రభావం చూపుతారు. మరోవైపు పాకిస్తాన్ జట్టు కూడా కప్పు కొట్టాలని భావిస్తోంది. పాక్ జట్టు కూడా టోర్నీలో 2 మ్యాచ్‌లు గెలిచింది. కొత్త నాయకత్వంలో జట్టు సంయమనం, దూకుడు మధ్య బ్యాలెన్స్ చూపించింది. షాహీన్ అఫ్రిది, నసీమ్ షా ఫాస్ట్ బౌలింగ్ ప్రత్యర్థి జట్టుకు ఛాలెంజ్ విసురుతాయి. దాంతో ఆదివారం జరగనున్న భారత్, పాక్ మ్యాచ్ పై ఆసక్తి పెరుగుతోంది. కొలంబో పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలం. కనుక మిడిల్ ఓవర్లలో స్పిన్నర్ల పాత్ర చాలా ముఖ్యం. ఒత్తిడిని తట్టుకుని మిడిల్ ఓవర్లు ఆడిన జట్టు విజయం సాధించవచ్చు. ప్రపంచ కప్‌లో భారత్ పైచేయి సాధించిందని గణాంకాలు చెబుతున్నాయి.

అయితే, పాకిస్తాన్ కూడా అంచనాలు లేకుండా బరిలోకి దిగి సంచనాలు చేస్తుందని తెలిసిందే. గ్రూప్ స్టేజీ నుంచి సూపర్ 8కు వెళ్లే జట్లు కూడా ఇవే. అయితే ఆ మ్యాచ్ నెగ్గిన టీం దాదాపుగా సూపర్-8 బెర్త్ కన్ఫామ్ చేసుకుంటుంది. భారత్, పాక్ జట్లు ఫిబ్రవరి 15న తలపడతాయి. టాస్ సాయంత్రం 6:30 గంటలకు వేయనుండగా, రాత్రి 7 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుంది. క్రికెట్ ప్రేమికులు ఈ మెగా మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్, జియో హాట్‌స్టార్‌లో లైవ్ చూడవచ్చు.

# రోహిత్ రికార్డు సమం చేసిన ఇషాన్




టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా కుర్రాడు ఇషాన్ కిషన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో ఈ వికెట్ కీపర్ బ్యాటర్ సృష్టించిన విధ్వంసం అంతా ఇంతా కాదు. స్టేడియం నలుమూలలా సిక్సర్లు, ఫోర్లతో విరుచుకుపడుతూ నమీబియా బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ మార్కును అందుకున్న ఇషాన్, ఓవరాల్‌గా 24 బంతుల్లో 61 పరుగులు చేసి భారత్‌కు భారీ స్కోరు అందించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో హైలైట్ ఏదైనా ఉందంటే అది పవర్‌ప్లే చివరి ఓవరే. నమీబియా బౌలర్ జేజే స్మిత్ వేసిన ఆ ఓవర్‌లో ఇషాన్ కిషన్ పూనకం వచ్చినట్లు ఆడాడు. మొదటి బంతి డాట్ అయినప్పటికీ, ఆ తర్వాత వరుసగా నాలుగు బంతులను సిక్సర్లుగా మలిచాడు. చివరి బంతికి ఫోర్ కొట్టి మొత్తం ఆ ఓవర్‌లో 28 పరుగులు పిండుకున్నాడు. దీనితో టీ20 ప్రపంచకప్‌లో ఒకే ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన రెండో భారతీయ బ్యాటర్‌గా రోహిత్ శర్మ (2024 వరల్డ్ కప్) రికార్డును ఇషాన్ సమం చేశాడు. ఈ జాబితాలో 36 పరుగులతో యువరాజ్ సింగ్ (2007) అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇషాన్ కిషన్ ఈ మ్యాచ్‌లో 250 పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేయడం విశేషం. కేవలం 20 బంతుల్లోనే 50 పరుగులు పూర్తి చేసుకున్న అతను, మొత్తం ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లు, 5 కళ్లు చెదిరే సిక్సర్లు బాదాడు. ఓపెనర్‌గా వచ్చి పవర్‌ప్లేలోనే జట్టు స్కోరును వందకు చేరువ చేయడం వల్ల భారత్‌కు తిరుగులేని ఆధిపత్యం లభించింది. పవర్‌ప్లేను ఎలా వాడుకోవాలో ఇషాన్ తన ఇన్నింగ్స్ ద్వారా మరోసారి ప్రపంచానికి చాటి చెప్పాడు. నిజానికి ఇషాన్ కిషన్ గత కొంతకాలంగా జట్టుకు దూరంగా ఉన్నాడు. క్రమశిక్షణ చర్యలు, ఫామ్ లేమి వంటి కారణాలతో సెలెక్టర్లు అతడిని పక్కన పెట్టారు. అయితే పట్టువదలని విక్రమార్కుడిలా దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారించి మళ్లీ నేషనల్ టీంలోకి వచ్చాడు. న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో సెంచరీ బాది ఫామ్‌లోకి వచ్చిన ఇషాన్, ఇప్పుడు వరల్డ్ కప్ వంటి మెగా టోర్నీలో సత్తా చాటడం విశేషం. టీమిండియా టాప్ ఆర్డర్‌లో ఇలాంటి అగ్రెసివ్ బ్యాటర్ ఉండటం జట్టుకు కొండంత బలాన్నిస్తోంది. సూపర్ 8 దిశగా సాగుతున్న భారత్‌కు ఇషాన్ ఫామ్ చాలా ముఖ్యం. నమీబియా వంటి చిన్న జట్లపైనే కాకుండా పెద్ద జట్లపై కూడా ఇలాగే ఆడితే భారత్ రెండోసారి టీ20 కప్ గెలవడం పెద్ద కష్టమేమీ కాదు. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో యంగ్ ఇండియా పవర్‌ఫుల్‌గా కనిపిస్తోంది. ముఖ్యంగా ఇషాన్ లాంటి ఆటగాళ్లు క్లిక్ అయితే ప్రత్యర్థి ఎవరైనా సరే వణకాల్సిందే.

# ఆస్ట్రేలియా వీధుల్లో కూర్చున్న పాకిస్తాన్ హాకీ జట్టు!



పాకిస్తాన్‌కి చెందిన హాకీ జట్టు ఆస్ట్రేలియాలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తోంది. హోటల్ బిల్లు చెల్లించలేక దీనమైన పరిస్థితుల్లో వీధుల్లో జట్టు కూర్చోవలసి వచ్చింది. ప్రో లీగ్ రెండవ లెగ్ సందర్భంగా ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. జట్టు దగ్గర తగినంత డబ్బు లేకపోవడం కారణంగా.. టీంకు టీమే వీధుల్లో కూర్చోవాల్సిన పరిస్థితి ఎదురయింది. అయితే వారు అక్కడ అటు ఇటు తిరుగుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కొన్ని వర్గాల సమాచారం ప్రకారం.. పాకిస్తాన్ హాకీ జట్టుకు సంబంధించిన వారంతా ఫోర్ స్టార్ హోటల్లో బస.. అయితే పాకిస్తాన్ హాకీ జట్టుకు సంబంధించిన అధికారులు, పాకిస్తాన్ స్పోర్ట్స్ బోర్డ్ హోటల్ కోసం ప్రత్యేకమైన అడ్వాన్స్ ను చెల్లించినట్లు కూడా హాకీ జట్టుకు పేర్కొంది. అయితే, జట్టులో ఉన్న సభ్యులందరూ కాన్‌బెర్రా చేరుకున్న తర్వాత.. హోటల్ రిసెప్షన్ లో వారికి కేటాయించిన రూముల సమాచారాన్ని అడగ్గా...హోటల్ అధికారులు పాకిస్తాన్ ప్రభుత్వం ఎలాంటి బుకింగ్ చేయలేదని.. అలాగే అడ్వాన్స్ చెల్లించలేదని స్పష్టం చేశారు.. దీంతో వెంటనే అక్కడే ఉన్న పాకిస్తాన్ హాకీ జట్టు ప్రధాన కోచ్ తాహిర్ జమాన్ పాకిస్తాన్ అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నించాడు. కానీ నిధుల కోరత కారణంగా.. గంటలు గడిచిన వారు పాకిస్థాన్ ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు పొందలేకపోయారు.. ఎంతో దూరం ప్రయాణం చేసి వచ్చిన పాకిస్తాన్ హాకీ జట్టుకు విశ్రాంతి లేకపోవడం, తినడానికి తిండి లేకపోవడం, ఉండడానికి చోటు లేకపోవడం వంటి సమస్యలు వచ్చాయి. అంతేకాకుండా వారు అక్కడి నుంచి ఓ చిన్న హోటల్‌కి వెళ్లారు.. అక్కడ ఒక్క గదిలోనే దాదాపు ముగ్గురు నుంచి నలుగురు ప్లేయర్స్ ఉండాల్సి వచ్చిందని సమాచారం. ఆ మరుసటి రోజు వారి దగ్గర డబ్బులు లేకపోవడంతో మైదానానికి తిరిగి రావాల్సి వచ్చిందని తెలుస్తోంది. అక్కడ ఆస్ట్రేలియా చేతిలో 2-3 తేడాతో ఓడిపోయారు.. పాకిస్తాన్ హాకీ జట్టు అన్ని విధాల సంక్షోభంలో ఉన్న సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియా తో పాటు జర్మనీ వంటి అగ్ర జట్ల కంటే ఈ జట్టు నిరంతరం వెనకబడుతూ వస్తోంది. ఇప్పటికే ఈ జట్టు రోలీ గుళ్లో ఆరు మ్యాచ్లో ఓడిపోయిన సంగతి తెలిసిందే.. కానీ కాన్‌బెర్రాలో జరిగిన సంఘటన ఆట కంటే ప్రభుత్వ వైఫల్యమే ఎక్కువగా కనిపిస్తోంది. హాకీ జట్టుకు సంబంధించిన అందరూ ప్లేయర్స్ అవమానాన్ని ఎదు-ర్కోవడం ఇదే మొదటిసారి కాదు. అర్జెంటీనాలో జరిగిన ప్రో లీగ్ సమయంలో కూడా వీరు అనేక సమస్యలను

# రాజస్థాన్ రాయల్స్ కొత్త సారథిగా రియాన్ పరాగ్?!



రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ ఒక సంచలన నిర్ణయానికి సిద్ధమైంది. యువ ఆల్ రౌండర్ రియాన్ పరాగ్ జట్టు కొత్త కెప్టెన్‌గా నేడు అనగా ఫిబ్రవరి 13 సాయంత్రం నాటికి అధికారికంగా ఎంపిక కానున్నారు. యశస్వి జైస్వాల్, రవీంద్ర జడేజా వంటి హేమాహేమీల పేర్లు పరిశీలనలో ఉన్నప్పటికీ, జట్టు మేనేజ్‌మెంట్ పరాగ్ వైపు మొగ్గు చూపడం విశేషం. 2019లో ఐపీఎల్‌లోకి అడుగుపెట్టినప్పటి నుండి రాజస్థాన్ రాయల్స్‌తోనే ఉన్న రియాన్ పరాగ్‌పై ఫ్రాంచైజీకి ఉన్న నమ్మకం మరోసారి నిరూపితమైంది. రాజస్థాన్ రాయల్స్ థింక్ ట్యాంక్ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకుంది. కెప్టెన్సీ రేసులో స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, అనుభవజ్ఞుడైన రవీంద్ర జడేజా పేర్లు వినిపించినా.. ఫ్రాంచైజీతో పరాగ్‌కు ఉన్న సుదీర్ఘ అనుబంధం అతనికి ప్లస్ అయ్యింది. 2025 సీజన్ వేలానికి ముందు == పరాగ్‌ను ఏకంగా రూ. 14 కోట్లకు రిటైన్ చేసుకుంది.గత సీజన్‌లో సంజు సామ్‌సన్ గాయపడినప్పుడు పరాగ్ స్టాండ్-ఇన్ కెప్టెన్‌గా వ్యవహరించడం ఒక ముందస్తు సూచనగా నిలిచింది. స్వయంగా సామ్‌సన్ కూడా భవిష్యత్తు నాయకత్వం గురించి గతంలోనే స్పష్టతనిచ్చారు. “నేను ఎప్పటికీ కెప్టెన్‌గా ఉండలేను, భవిష్యత్తు కోసం ఎవరైనా సిద్ధం కావాలి. రియాన్ పరాగ్ జట్టును నడిపించగలడని మేము నమ్ముతున్నాము” అని సామ్‌సన్ 2025లో పేర్కొన్నారు. రియాన్ పరాగ్ కెరీర్‌లో 2024 సీజన్ ఒక మైలురాయిగా నిలిచింది. 16 మ్యాచ్‌ల్లో 52.09 సగటుతో, 149.22 స్ట్రైక్ రేట్‌తో 573 పరుగులు సాధించాడు. ఐపీఎల్‌లో అతని అద్భుత ఫామ్ కారణంగా అదే ఏడాది టీమ్ ఇండియా తరపున టీ20, వన్డేల్లో అరంగేట్రం చేసే అవకాశం దక్కింది. రాజస్థాన్ రాయల్స్ జట్టుకు నాయకత్వం వహించనున్న అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా రియాన్ పరాగ్ రికార్డు సృష్టించబోతున్నాడు. 2008లో దివంగత షేన్ వార్న్ సారథ్యంలో మొదటి ఐపీఎల్ టైటిల్ గెలిచిన తర్వాత, మళ్లీ ట్రోఫీని ముద్దాడని రాయల్స్.. పరాగ్ నేతృత్వంలో ఆ నిరీక్షణకు ముగింపు పలకాలని ఆశిస్తోంది. గత సీజన్‌లో సంజు సామ్‌సన్ గాయపడినప్పుడు పరాగ్ స్టాండ్-ఇన్ కెప్టెన్‌గా వ్యవహరించడం ఒక ముందస్తు సూచనగా నిలిచింది. స్వయంగా సామ్‌సన్ కూడా భవిష్యత్తు నాయకత్వం గురించి గతంలోనే స్పష్టతనిచ్చారు. “నేను ఎప్పటికీ కెప్టెన్‌గా ఉండలేను, భవిష్యత్తు కోసం ఎవరైనా సిద్ధం కావాలి. రియాన్ పరాగ్ జట్టును నడిపించగలడని మేము నమ్ముతున్నాము” అని సామ్‌సన్ 2025లో పేర్కొన్నారు. రియాన్ పరాగ్ కెరీర్‌లో 2024 సీజన్ ఒక మైలురాయిగా నిలిచింది. 16 మ్యాచ్‌ల్లో 52.09 సగటుతో, 149.22 స్ట్రైక్ రేట్‌తో 573 పరుగులు సాధించాడు. ఐపీఎల్‌లో అతని అద్భుత ఫామ్ కారణంగా అదే ఏడాది టీమ్ ఇండియా తరపున టీ20, వన్డేల్లో అరంగేట్రం చేసే అవకాశం దక్కింది. రాజస్థాన్ రాయల్స్ జట్టుకు నాయకత్వం వహించనున్న అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా రియాన్ పరాగ్ రికార్డు సృష్టించబోతున్నాడు. 2008లో దివంగత షేన్ వార్న్ సారథ్యంలో మొదటి ఐపీఎల్ టైటిల్ గెలిచిన తర్వాత, మళ్లీ ట్రోఫీని ముద్దాడని రాయల్స్.. పరాగ్ నేతృత్వంలో ఆ నిరీక్షణకు ముగింపు పలకాలని ఆశిస్తోంది.

# మెగాస్టార్ మనవళ్లకు నామకరణం

## శివరామ్, అన్వీరదేవిగా వెల్డించిన చిరు

మెగాస్టార్ చిరంజీవి ఇంట మరోసారి పండగ వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఇటీవల తనయుడు రామ్ చరణ్ ఉపాసన దంపతులు కవల పిల్లలకు జన్మనివ్వగా.. ఈ పిల్లలకు నామకరణ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుక అనంతరం మెగాస్టార్ చిరంజీవి స్వయంగా తన మనవడు, మనవరాలి పేర్లను సోషల్ మీడియా వేదికగా ప్రకటిస్తూ ఆ పేర్ల వెనుక ఉన్న లోతైన అర్థాన్ని అభిమానులతో పంచుకున్నారు. మెగా కవలలకు శివరామ్ కొణిదెల, అన్వీర దేవి కొణిదెల అనే పేర్లను ఖరారు చేసినట్లు ఆయన వెల్లడించారు. మనువడికి పెట్టిన 'శివ రామ్' అనే పేరు రెండు గొప్ప వ్యక్తిత్వాల కలయిక అని చిరంజీవి వివరించారు. తన అసలు పేరు శివ శంకర వరప్రసాద్‌లోని 'శివ' అనే పదం అంతర్గత శక్తికి, ఆధ్యాత్మికతకు ప్రతీక అయితే, రామ్ చరణ్‌లోని 'రామ్' అనే పదం ధర్మానికి, కరుణకు చిహ్నమని పేర్కొన్నారు. అలాగే మనవరాలికి పెట్టిన 'అన్వీర దేవి' అనే పేరు దైవిక శక్తికి రూపమని, కనకదుర్గమ్మ తల్లి దీవెనలతో పెట్టిన ఈ పేరు భయం లేని తనాన్ని, అచంచలమైన ధైర్యాన్ని సూచిస్తుందని ఆయన తెలిపారు. అపరిమితమైన ఆనందంతో ఈ పేర్లను ప్రకటిస్తున్నామని, కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న ఈ చిన్నారులకు అందరి దీవెనలు ఉండాలని చిరంజీవి ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది.



# సంయుక్త సైలెంట్ గానే దూసుకెళ్తుందిగా


సంయుక్త మీనన్ కు మలయాళ సినీ ఇండస్ట్రీలో ఇప్పటికే మంచి గుర్తింపు ఉంది. అక్కడ చేసిన విభిన్న పాత్రల ద్వారా తన నటనా సామర్థ్యాన్ని ఋజువు చేసుకున్న ఆమె, ఇప్పుడు టాలీవుడ్ లో కూడా అదే దిశగా అడుగులు వేస్తున్నారు. నటనా ప్రాధాన్యమున్న పాత్రలను ఎంపిక చేసుకుంటూ కెరీర్లో సంయుక్త మీనన్ ముందుకు వెళ్తున్నారు. సంయుక్త రీసెంట్ టైమ్స్ లో గ్లామర్ కంటే యాక్టింగ్ ఓరియెంటెడ్ సినిమాలనే చేసుకుంటూ కెరీర్లో ముందుకెళ్తున్నారు. ప్రస్తుత కాలంలో గ్లామర్ కంటే నటనకు ప్రాధాన్యమిచ్చే హీరోయిన్ల కొరత ఎక్కువవుతున్న నేపథ్యంలో సంయుక్త తనకంటూ ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకుంటున్నారు. సంయుక్త స్క్రీన్ పై సైలెంట్ గా కనిపించినా, ఫ్రేమ్ ను తనవైపు తిప్పుకునే సామర్థ్యం ఆమెకుంది. రీసెంట్ గా సంయుక్త నటించిన సినిమాల్లో స్క్రీన్ పై ఆమె కనిపించే టైమ్ తక్కువైనా, తన ప్రెజెన్స్ తో ఆడియన్స్ దృష్టిని పూర్తిగా ఆకర్షించే శక్తి ఆమెకు ఉందని తాజాగా మరోసారి ప్రూవ్ అయింది. రీసెంట్ గా శర్వానంద్ నటించిన నారీ నారీ నడుమ మురారి సినిమాలో సంయుక్త క్యారెక్టర్ పెద్దది కాకపోయినా, తెరపై కనిపించిన ప్రతీ ఫ్రేమ్‌లోనూ ఆమె స్పెషల్ ఇంపాక్ట్ చూపించింది. కళ్లలో ఆకర్షణ, ఎమోషన్స్ ను పలికించడంతో పాటూ మంచి డైలాగ్ డెలివరీ.. ఈ మూడు అంశాలు సినిమాలో ఆమె క్యారెక్టర్ ను హైలైట్ చేశాయి. కథలో భాగంగా మాత్రమే కాకుండా సీన్ కు బలం చేకూర్చే నటిగా సంయుక్త నటించిన విధానం అందరినీ ఆకట్టుకుంది. ఇక రీసెంట్ గా వచ్చిన స్వయంభు టీజర్ లో కూడా అదే అంశం స్పష్టమైంది. స్వయంభు మూవీలో నభా నటేష్ గ్లామర్ తో ఆకట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ, సంయుక్త మాత్రం యోధురాలిలా కనిపిస్తూ టీజర్ తోనే తనదైన ముద్ర వేశారు. టీజర్ లో ఆమె లుక్, బాడీ లాంగ్వేజ్, యాక్షన్ షాట్స్ లో కనిపించిన తీరు ఇవన్నీ హైలైట్ గా నిలవగా, గ్లామర్ కు భిన్నంగా, కంటెంట్ ఆధారంగా నిలిచే పాత్రలను ఎంచుకుంటూ ఆమె సైలెంట్ గానే తన కెరీర్ గ్రాఫ్ ను పెంచుకుంటున్నారు. చిన్న పాత్ర అయినా, పెద్ద ఇంపాక్ట్ చూపించగల నటిగా సంయుక్త మీనన్ పేరు బలంగా వినిపిస్తోంది. స్వయంభు లాంటి ప్రాజెక్టులు ఆమెకు మరిన్ని అవకాశాలు తెచ్చి పెట్టే అవకాశముంది.





# రణ్‌వీర్ సింగ్ కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు

బాలీవుడ్ ప్రముఖ నటుడు రణ్‌వీర్ సింగ్ కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వచ్చాయి. రణ్‌వీర్‌ను, అతడి దగ్గర పనిచేస్తున్న వారినీ చంపేస్తానని బిష్ణోయ్ అనుచరుడి పేరుతో ఓ దుండగుడు హెచ్చరించాడు. ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టిని కూడా ఇదే తరహాలో బెదిరించాడు. ఈ మేరకు వాట్సాప్‌లో ఓ ఆడియో సందేశం పంపించినట్లు సమాచారం. ఈ బెదిరింపు సందేశంతో బాలీవుడ్ లో కలకలం రేగుతోంది. తనను తాను బిష్ణోయ్ అనుచరుడిగా పేర్కొంటూ హ్యారీ బాక్సర్ అనే వ్యక్తి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. తన డిమాండ్లను అంగీకరించకపోతే ఆ సెలెబ్రిటీలతోపాటు వారి సిబ్బందినీ హత్య చేస్తామని హెచ్చరించాడు. భవిష్యత్తులో ఏడు తరాలకు గుర్తుండి పోయేలా హత్య జరుగుతుందని వార్నింగ్ ఇచ్చాడు. 'రణ్‌వీర్ సింగ్.. భవిష్యత్తులో ఏడు తరాలకు గుర్తుండిపోయేలా నిన్ను హత్య చేస్తాం. నువ్వు మా బెదిరింపులను లెక్క చేయకపోగా మిగతా వారికీ ఉచిత సలహాలు ఇస్తున్నావు. పోలీసులకు ఫిర్యాదు చేసేలా వారిని ప్రోత్సహిస్తున్నావు. నువ్వు కూడా ఓ కంప్లెయింట్ చేసినట్టున్నావు. పర్వాలేదు. ఇక నీకు మామూలుగా చెప్పం. నీ దగ్గర ఎవరెవరు పనిచేస్తున్నారు.. వారు ఎప్పుడు వస్తారు, ఎప్పుడు వెళతారు..? వారి కుటుంబాలు ఎక్కడ ఉంటున్నాయనే వివరాలు మొత్తం మా దగ్గర ఉన్నాయి. వారితో మొదలు పెడతాం. ఒక్కొక్కరినీ టా÷-గ్గ÷ట్ చేసి చంపేస్తుంటే అప్పుడు నీకు తెలిసివస్తుంది. నీకు ఇంకా టైమ్ ఉంది. హత్యలు మొదలయ్యేలోపే మేలుకో' అంటూ దుండగుడు తన ఆడియో సందేశంలో బెదిరించాడు. దర్శకుడు రోహిత్ శెట్టికి కూడా ఇది వర్తిస్తుందని అన్నాడు.



# ఓటిటిలోనూ మనశంకర వరప్రసాద్ గారు దూకుడు

చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్‌లలో సందడి చేసి రికార్డులు సృష్టించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీలోనూ హవా చూపిస్తోంది. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ చిత్రం నెల రోజుల తర్వాత ఫిబ్రవరి 11న జీ5 వేదికగా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. అక్కడ కూడా ఒక్క రోజులోనే రికార్డును సృష్టించింది. ఏకంగా 24 గంటల్లో 200 మిలియన్ల మినిట్స్‌ను సొంతం చేసుకుంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ఇది ఓ కొత్త రికార్డ్ అని సంస్థ జి5 సంస్థ వెల్లడించింది. థియేటర్‌లోనే కాదు.. ఓటీటీలోనూ మరిన్ని రికార్డులు తన ఖాతాలో వేసుకోవడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా రూ.375 కోట్లు వసూలు చేసి చిరు కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల లిస్ట్‌లో చేరింది. ఈ విజయంపై చిరంజీవి గతంలో మాట్లాడారు. 'వెండితెర మీద నన్ను చూడగానే మీరు వేసే విజిల్స్, చప్పట్లే నన్ను నడిపించే శక్తి. రికార్డులు వస్తుంటాయి.. పోతుంటాయి.. కానీ, మీరు నాపై కురిపించే ప్రేమ మాత్రం శాశ్వతం' అని అన్నారు. నయనతార హీరోయిన్‌గా కనిపించిన ఈ చిత్రంలో వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించి నవ్వులు పూయించారు.

# కథాకథనంలో కనిపించని కెమిస్ట్రీ

## ఫర్వా లేదనిపించేలా ఫంకీ మూవీ

విష్వక్‌సేన్ వరుస సినిమాలతో అలరిస్తున్నప్పటికీ విజయం దక్కిన సినిమాలు తక్కువే. 'జాతి రత్నాలు'తో విజయాన్ని అందుకున్న దర్శకుడు కేవీ అనుదీప్ కాంబినేషన్‌లో వచ్చిన తాజా చిత్రమే 'ఫంకీ'. ఓ కొత్త దర్శకుడు. మంచి ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థలో అవకాశం అందుకుని రూ.4 కోట్లలో పూర్తి చేస్తానని చెప్పి 'ఫంకీ' అనే సినిమాని మొదలు పెడతాడు. ఆ బ్జడెట్ కాస్త రూ.40 కోట్లకు చేరినా సినిమా పూర్తి కాదు. దాంతో మంచి నిర్మాత (నరేశ్) ఒత్తిడికి గురై ఆస్పత్రిలో చేరాల్సి వస్తుంది. అది తెలుసుకున్న నిర్మాత కుమార్తె చిత్ర (కయాదు లోహార్) సినిమా బాధ్యతల్ని తీసుకుంటుంది. బడ్జెట్ పెరగకుండా దర్శకుడితో మూవీ చేయి-ఎస్తానని చెప్పి, రంగంలోకి దిగుతుంది. మరి అనుకున్న బడ్జెట్‌లోనే కోమల్‌తో సినిమాని పూర్తి చేయించిందా?అది పూర్తయ్యేలోపు ఆ ఇద్దరి మధ్య ఏం జరిగిందన్నదే చిత్రకథ. కథ కంటే ఇందులో నవ్వులే కీలకమని నిర్మాత నాగవంశీ ముందే ప్రేక్షకుల్ని సిద్ధం చేశారు. ఆయన చెప్పినట్టే అనుదీప్ మార్క్ పాత్రలు, సంభాషణలు ఈ సినిమాకి కీలకం. అయితే సినిమాకి కథ కూడా అవసరమే అనే విషయాన్ని 'ఫంకీ' అడుగడుగునా గుర్తు చేస్తుంది. సరైన కథంటూ లేకపోతే మిగతా హంగులు ఎన్ని ఉన్నా అవేవీ పెద్దగా ప్రభావం చూపించవని ఈ సినిమా మరోమారు నిరూపిస్తుంది. 'జాతిరత్నాలు'తో తెలుగు ప్రేక్షకులకు ఓ కొత్త రకమైన హాస్యాన్ని పరిచయం చేశారు అనుదీప్. అమాయకత్వం నిండిన పాత్రలు చేసే అల్లరి, ఆ పాత్రలు మాట్లాడుకునే విధానం నుంచి పండిన హాస్యం ప్రేక్షకులకు గమ్మత్తుగా అనిపించింది. అప్పట్నుంచి అనుదీప్ ప్రతి సినిమానీ అదే పంథాలో తెరకెక్కిస్తున్నారు. 'ఫంకీ'లో కొన్ని సంభాషణలు మినహా మిగతావేవీ సరైన ప్రభావం చూపించవు. కథ కూడా సినిమా రంగంతో ముడిపడింది కావడంతో, సంభాషణలు సినీ పరిశ్రమ వాతావరణం గురించి అవగాహన ఉన్నవాళ్లకు అర్థమవుతాయే తప్ప సామాన్య ప్రేక్షకులకు పెద్దగా కిక్ ఇవ్వవు. అతిథి పాత్రలు ఇందులో చాలానే ఉన్నాయి. అయితే, ఒకట్రెండు మినహా మిగిలివన్నీ కూడా బలవంతంగానే అనిపిస్తాయి తప్ప, పెద్దగా కథకు అవసరం అన్నట్టుగా అనిపించవు. సినిమాల్లో భావోద్వేగాలు ప్రధానం. అలాంటి సినిమాని తెరకెక్కించే దర్శకుడిని భావోద్వేగాలు, బంధుత్వాల గురించి అసలేమీ తెలియనివాడిలా చూపించడం కూడా అంతగా కుదరలేదు. కథానాయిక పాత్ర సినిమాలో కీలకం. చాలా సన్నివేశాల్లో ఆమె కనిపిస్తూ, అందంతో కట్టిపడేస్తుంది. కానీ ఆ పాత్ర మాత్రం కథపై పెద్దగా ప్రభావమే చూపించదు. నరేశ్, సంపత్‌రాజ్... ఇలా మరికొన్ని పాత్రలు మినహా మిగిలిన వారికి పెద్దగా ప్రాధాన్యం లేదు. అనుదీప్ బలం ఆయన మార్క్ సంభాషణలే. ఇందులోనూ అవే పనిచేశాయి. ఇందులోనూ ఓ కథ ఉందని అప్పుడప్పుడూ అనిపించినా, ఆ వెంటనే ఆగిపోయిన సినిమాలా కథ కూడా అక్కడే ఉంటుంది తప్ప ఎంతకీ ముందుకు సాగదు. పతాక సన్నివేశాల్లో నాయకానాయికలు ఒకరికొకరు ప్రేమని వ్యక్తం చేసుకోవడం, కథానాయకుడికీ, తల్లికీ మధ్య తీర్చిదిద్దిన భావోద్వేగాలు సినిమాకి కీలకం. విష్వక్‌సేన్ తన పాత్రని బాగా అర్థం చేసుకుని అందులో ఒదిగిపోయే ప్రయత్నం చేశారు. భీమ్స్ స్వరపరిచిన పాటలు బాగున్నాయి. చిత్రీకరణ కూడా మెప్పిస్తుంది. విజువల్స్ నాణ్యంగా ఉన్నాయి. అనుదీప్ ఇదివరకు తీసిన 'జాతిరత్నాలు' ఒక ప్రత్యేకమైన చిత్రంగా నిలిచింది.




Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463